# తుంగతుర్తిలో ఎగిరేది గులాబీ జెండానే



నామినేషన్ దాఖలు అనంతరం మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

తుంగతుర్తి, నవంబర్ 9 : తెలంగాణ సాయుధ పోరాటాల పురిటిగడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగురడం ఖాయమని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బీఆర్ఎస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా గురువారం మండల కేంద్రంలో నామినేషన్ వేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించి ఆర్థికంగా బలోపేతానికి కృషి చేస్తున్నదన్నారు. గత పాలకుల పాలనలో నియోజక వర్గం ఏ మాత్రం అభివృద్ధి జరుగలేదని బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు సకల మౌలిక సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. మరింత అభివృద్ధికి ముచ్చటగా మూడోసారి ఓటు వేసి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ప్రజలను కోరారు. సామాన్యుడి సంక్షేమమే కేసీఆర్ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగేంధర్‌రావు, ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్యతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగానందుడి ఆలయంలో మంత్రి, ఎమ్మెల్యే పూజలు

అర్వపల్లి, నవంబర్ 9 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అర్వపల్లి యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గురువారం బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, సునీత దంపతులు, తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నామినేషన్‌కు ముందు మంత్రి, ఎమ్మెల్యే బీ ఫామ్‌లను యోగానందుడి పాదాల చెంత ఉంచి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. నియోజక వర్గ వ్యాప్తంగా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై మంత్రి, ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ మంత్రి, ఎమ్మెల్యేను శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగానందుడి ఆశీస్సులతో రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సమాచార శాఖ మాజీ కమిషనర్ కట్ట శేఖర్‌రెడ్డి, తిరుమలగిరి మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతీసతీశ్, ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్య యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగేంధర్‌రావు, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మాశ్రీనివాస్, ఉప సర్పంచ్ ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కడారి నరేశ్, గ్రంథాలయ చైర్మన్ పి.యుగేంధర్, నాయకులు కాసా వెంకటేశ్వర్‌రావు, బొడ్డ రామలింగయ్య, దావుల లింగయ్య, మామిడాల రాజలింగం, ప్రభు, వివిధ మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అర్వపల్లి : యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో పూజలు చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి సునీత దంపతులు, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

## మట్టి దీపాలనే వెలిగించాలి : మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్

మోత్కూరు, నవంబర్ 9 : దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి దీపాలను వెలిగించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ కోరారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపల్ సిబ్బందికి మట్టి దీపాలను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీర్ శ్రవణ్‌కుమార్, సిబ్బంది ఎడ్ల శ్రీకాంత్, కె.మత్స్యగిరి పాల్గొన్నారు.



మోత్కూరులో మున్సిపల్ సిబ్బందికి మట్టి దీపాలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్

## అక్రమంగా డబ్బు, మద్యం తరలిస్తే చర్యలు

- ఎస్ఐ నరేశ్

నూతనకల్, నవంబర్ 9 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అక్రమంగా మద్యం, డబ్బులు తరలిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ చలిగంటి నరేశ్ అన్నారు. గురువారం మండలంలోని ఎర్రపహాడ్, దిర్శనపల్లి శివారులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌లను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అరవింద్ కుమార్, మల్లయ్య, లక్ష్మణ్, విజయ్, తిరుపతి పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై బధిరులకు శిక్షణ

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్



బధిరుల ఓటు హక్కు శిక్షణను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, నవంబర్ 9 : చెవిటి, మూగ, అంధులు ఓటు హక్కు వినియోగించుకునేలా వారికి ప్రత్యేక తర్ఫీదు ఇవ్వనున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో చెవిటి, మూగ, అంధుల ఓటు వినియోగంపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ 14న సూర్యాపేట, 15న తుంగతుర్తి, 16న కోదాడ, 17న హుజుర్‌నగర్ నియోజక వర్గంలో వారికి ఓటు హక్కు వినియోగంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. తెలుగు, ఇంగ్లిష్ బాషల్లో బ్రెయిలీ లిపి ఉన్న బ్యాలెట్ నమూనా పత్రం ఆధారంగా అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ జ్యోతి పద్మ, డీఈఓ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

### ఎన్నికల జనరల్ అబ్జర్వర్లుగా కౌసిగన్, బాలకిషన్ ముండా..

సూర్యాపేట, నవంబర్ 9 : శాసన సభ ఎన్నికల్లో హుజూర్‌నగర్, కోదాడ నియోజక వర్గాలకు జనరల్ అబ్జర్వర్‌గా డాక్టర్ ఎ.కౌసిగన్ ఐఏఎస్‌ను అలాగే సూర్యాపేట, తుంగతుర్తి నియోజక వర్గాల అబ్జర్వర్‌గా బాలకిషన్ ముండాను కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. వారిని జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డే మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయా నియోజక వర్గాల స్థితిగతులు, ఎన్నికల కోసం అధికారులు చేసిన ఏర్పాట్లను వారు అడిగి తెలుసుకున్నారు.

# ఎమ్మెల్యే కిశోర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- తిరుమలగిరి మార్కెట్ వైస్ చైర్మన్ రాంరెడ్డి


నాగారం, నవంబర్ 9 : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని వర్ధమానుకోట గ్రామంలో తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యారాల రాంరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో అమలు అవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సుల్తాన్, వేణు, మామిడి పద్మారావు, గుండు మల్లేశ్, అవులయ్య, సైదులు, శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నాగారం : వర్ధమానుకోటలో ప్రచారం చేస్తున్న తిరుమలగిరి మార్కెట్ వైస్ చైర్మన్ రాంరెడ్డి

మోత్కూరు : ఏనాడు ప్రజల బాగోగులు పట్టని కాంగ్రెస్‌ను నమ్మొద్దని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మున్సిపల్ కేంద్రంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పురుగుల వెంకన్న, బూత్ కన్వీనర్లు పురుగుల మల్లయ్య, అన్నందాసు సాగర్, గుంటి దేవా, కూసంపెల్లి నర్సయ్య, ఇక్కిరి నాగరాజు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని కోటమర్తి, కంచనపల్లి, డి.రేపాక, లక్ష్మీదేవికాల్వ, ధర్మారం, గట్టుసింగారం, మానాయికుంట తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సుంకరబోయిన అఖిల్, షేక్ జహీంగర్, కుకునూరి వెంకట్‌రెడ్డి, ఎల్లంల వీరస్వామి పాల్గొన్నారు.



మోత్కూరులో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ నాయకులు



అడ్డగూడూరు : కంచనపల్లిలో ఇంటింటి ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## అసహాయకులకు అండగా న్యాయ సేవాధికార సంస్థ

- న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీవాణి

సూర్యాపేటలీగల్, నవంబర్ 9 : పేదలకు, మహిళలకు, దివ్యాంగులకు న్యాయ సహాయం చేయడమే న్యాయ సేవాధికార కర్తవ్యమని న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ పి.శ్రీవాణి అన్నారు. జిల్లా కోర్టులో అన్ని పని దినాల్లో న్యాయ సేవాధికార సంస్థ అందుబాటులో ఉంటుందని తెలిపారు. జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా న్యాయస్థానాల సమూహ ఆవరణలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సూర్యాపేట ప్రధాన, అదనపు జూనియర్ జడ్జిలు కె.సురేశ్, జె.ప్రశాంతి, డిఫెన్స్ న్యాయవాదులు వి.సత్యనారాయణ పిళ్లై, బి.వెంకటరత్నం, పెండ్యం వాణి, బార్ అసోసియేషన్ సెక్రటరీ వి.నర్సయ్య, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీల, న్యాయవాదులు జె.శశిధర్, జి.రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీవాణి